
# అండ

కొలకలూరి ఇనాక్



వరండా మూలనున్న సంచి చూసి 'ఎవరిదది' అన్నాడు రత్నం. ఉదయమే పేపరు కోసం వచ్చి, ఇది కనబడక, అది కనబడి వరండా ఊడ్చి, కడిగి, తుడిచి ఉంది.

ఎవరూ ఏమీ చెప్పలేదు. లోపల్నుంచి కిరణ్ పరగెత్తుకొనివచ్చి 'నాన్నా! అతణ్ణి పెంచుకొందాం నాన్నా'! అన్నాడు.

'ఎవర్ని? సంచినా?'

'కాదు ఖాదర్ని!'

'ఖాదరా! ఖాదరెవరు?'

'మంచివాడు నాన్నా! ఏం పనిచెప్పినా చేస్తాడట. ఏం తెమ్మన్నా తెస్తాడట. అన్నం అక్కరలేదట. బట్టలు వద్దట. వరండాలో ఉండనిస్తే చాలట. పెంచుకొందాం నాన్నా!'

'నాకు మీరు నలుగురు పిల్లలున్నారు కదా నాన్నా! నేనింకా వేరేకొత్తగా పిల్లల్ని పెంచుకోవటం ఎందుకు?'

'ఖాదర్‌ని స్కూల్‌లో చేర్చనక్కరలేదట. ఫీజులు కట్టేపని లేదుట. పుస్తకాలు కొనక్కర లేదుట'

'మరి?'

'మా నలుగురి రిక్షా చార్జీలు కూడా ఇవ్వనక్కరలేదట'

'మిమ్మల్ని రోజూ స్కూలుకు తీసుకుపోయి తీసుకుచ్చే రిక్షా పిల్లవాడి పేరు ఖాదరా?'

'అవున్నాన్నా! ఖాదరే! మంచివాడు! పెంచుకొందాం.'

అంతలో పేపరు బోయ్ సైకిల్ వచ్చింది. సైకిల్ రిక్షా చాటునున్న ఖాదర్ పేపరు తీసుకొని తెచ్చి రత్నం చేతికిచ్చి చేతులు నులుంకొంటూ నిలబడ్డాడు.

ఖాదర్‌కి ఇరవయ్యేళ్ళుండవు. రిక్షా తొక్కుతుంటే దిగులుగా ఉంటుంది.

తపోవనం కొత్త కాలనీ. నూరిళ్ళు. టౌన్ సర్వీసు సరిగా లేదు. సైకిళ్ళు, స్కూటర్లు, మోటార్ సైకిళ్ళు కాకపోతే రిక్షాలే ఆధారం.

రత్నం పిల్లలు నలుగురూ నాలుగు– ఎనిమిదేళ్ళ వయస్సుల వాళ్లు. కిరణ్ పెద్దవాడు.

కట్టుబడి పనిలో ఉన్న ఖాదర్ కాలనీలో జనం చేరగానే రిక్షా డ్రైవరుగా మారాడు. అద్దెరిక్షా. రోజంతా తన దగ్గరే ఉంటుంది.

రత్నం పిల్లలు నలుగురూ ఖాదర్ రిక్షాలోనే కాన్వెంటు స్కూలుకు పోయి వస్తారు. నెలబాడిగ.

'మీ నాయిన మంచోడు' అన్నాడు ఖాదర్. కిరణ్‌తో సాయంకాలం ఇంటి దగ్గర దించి సంచులు కేరియర్లు ఇంట్లో పెట్టి వస్తూ

'యాల!' అన్నాడు కిరణ్.

'నేను సెప్పిండిలా బాడిగ. ఎంత సెప్పింటి! అంతా ఇస్తా వుండే'

'ఎవరేగాని అంతే కదూ!'

'అమ్మో! సెప్పొద్దు సావి! అంతా కొసిరేదే. గొణిగ్గొణిగి ఇచ్చేది. ఏ నెలేగాని ఎవురు పూర్తిగా జీతమిచ్చేదిలేదు. అంతా గీసిగీసి ఇచ్చేది. మీ నాయిన మంచోడు సావి ఏ నెలా ఏడిపిచ్చడు.'

కిరణ్‌కి సంతోషంగా ఉంది.

ఖాదర్‌కి నలపైమంది పిల్లలు. రెండుసార్లు తిరుగుతాడు. ఎనిమిదికి ఒక బేచ్, తొమ్మిదికికొక బేచ్ స్కూలు కాడ దించుతాడు. రెండుకో బేచ్, మూడుకో బేచ్ స్కూలు నుంచి బయలుదేరుతాడు.

సైకిల్ రిక్షా తపోవనం నుంచి రామచంద్రనగర్‌కి పదినిమిషాల్లో రావచ్చు, పోవచ్చు. కానీ అరగంట తోలుతాడు ఖాదర్. దాని కారణం జాగ్రత్త కొంత, లోడు ఎక్కువ వుండటం కొంత.

ప్రతిసారి ఇద్దరు ముగ్గురు తక్కువగా ఇరవై మంది ఉంటారు. రిక్షాలో ఎదురెదురుగా కూర్చోబెడతాడు. పెద్దపిల్లలమీద చిన్న పిల్లల్ని కూర్చోబెడతాడు. కోడిగుడ్లను పేర్చినట్లు పిల్లల్ని పేరుస్తాడు. పుస్తకాల సంచులు కేరియర్లు రిక్షాకే అన్ని దిక్కుల్లో వేలాడుతుంటాయి.

పిల్లలు ఆడుకొంటూ పాడుకొంటూ రిక్షాలో కూర్చుంటారు.

తోవలో మూడు గడ్డు సమస్యలున్నాయి. ఒకటి బైపాస్ రోడ్డు. అది దాటాలి. ట్రాఫిక్ స్పీడుగా ఉంటుంది. చూసి తోలాలి. రెండు రాళ్ళొంక. మూడు ఇసుకొంక. వంకలో దిగుతున్నప్పుడు రాగానే ఉంటుంది. ఎక్కేటప్పుడే చిక్కు.

పిల్లలందరినీ దించుతాడు. పెద్దపిల్లల్ని రిక్షా నెట్టమంటాడు. వంకీ ఎక్కినంక మళ్ళీ పిల్లల్ని పేర్చుకొంటాడు.

బైపాసురోడ్డు క్రాస్ చేసేటప్పుడు ఖాదర్ చూపించే జాగ్రత్త చూసిన తల్లిదండ్రులు అతడిరిక్షాలోనే పిల్లల్ని పంపటానికి ఇష్టపడతారు. 'సైడ్ సైడ్' అని అరుస్తూ ఉంటాడు. రెండు చేతి బెల్లుల్ని నిర్విరామంగా మోగిస్తూ ఉంటాడు. అటూ ఇటూ చూస్తూ అవసరమయితే 'ఆపు' అంటూ చేయిచూపుతూ బైపాసురోడ్డు రిక్షా దాటిస్తాడు.

రిక్షా తొక్కుతున్నంత సేపు పాటలు పాడుతూ ఉంటాడు. సినీమాపాటలు, కన్నడం పాటలు, పిల్లలు తెలుగులో విన్న పాటలరాగాలతో కన్నడంలో పాడి వాళ్లను నవ్విస్తుంటాడు.

పిల్లల్ని, ఎవరి సంచీ కేరియర్ వాళ్ళకిచ్చి, స్కూలులో దించి వచ్చిందాకా ఏదేదో వాళ్ళకు చెబుతూనే ఉంటాడు. వాళ్ళు తలలూపుతూ, నవ్వుతూ, షేక్ హేండ్స్ ఇస్తూ, టాటా చెబుతూ ఉంటారు.

ఖాదర్ అంటే ఇష్టంవల్ల పిల్లలకు స్కూలు ఎగరగొట్టే దొంగ కడుపునొప్పి వచ్చేదికాదు.

పిల్లలందరినీ కాలనీలో నించి చివరకు కిరణ్‌నీ, తమ్ముణ్ణీ ఇద్దరు చెల్లెళ్ళను దించేవాళ్ళు. ముందువాళ్లను ఎక్కించుకొని తరవాత మిగతా పిల్లల్ని ఎక్కించుకొని స్కూలుకు పోయేవాడు. అందువల్ల వచ్చేప్పుడు పోయేప్పుడు ఈ నలుగురికీ గేరంటీ సీట్లు!

పిల్లలంటే ఖాదర్‌కి మహాప్రేమ. తమ్ముళ్లో, చెల్లెళ్ళో అన్నంత ప్రేమగా ఉంటాడు. చాక్‌లెట్లు, దోసగింజలు, బఠాణీలు, సెనగపప్పులు, సెనిక్కాయలు తాను కొనుక్కొన్నప్పుడు రెండురెండు అందరికీ పెడుతుంటాడు.

రెండు ట్రిప్పులు పిల్లల్ని స్కూలుకు తోలి, స్కూల్లో చెట్టుకింద రిక్షా పెట్టుకొని నిద్రపోతాడు. పిల్లలు అన్నంతినే సమయంలో వాళ్ళకు తినిపించి మిగిలింది తింటాడు. కొంతకాలానికి అసలు విషయం గుర్తించాడు. వాళ్ళు తినకుండా తనకు మిగులుస్తున్నారని. అందువల్ల నేను మీ అన్నం తిననని బెదిరించాడు. ఇంతింత మిగిలిస్తే అసలు తిననని మారాం చేశాడు. నిజంగా మిగిలి పోతేనే తింటానన్నాడు. మీరు సరీగ్గా అన్నంతినటం లేదు. అమ్మానాన్నలకి చెబుతాననేవాడు. పిల్లలకు బాగా తినిపిస్తూ తాను తింటూ ఉంటే పిల్లలకు కూడా అతనంటే ఇష్టంగా ఉండేది. అందరూ 'అన్నా, అప్పా' అని పిలిస్తే, మరీ చిన్నపిల్లలు అన్నం పెడుతున్నాడు కాబట్టి 'అక్కా, అమ్మా' అని కూడా పిలిచేవాళ్లు.

ఒక రోజు కిరణ్, మరీ జాలిగుండెల పిల్లవాడు అన్నను అడిగాడు.

'రేత్రి ఏడ నిద్దరపోయేది?'

'రిక్షా సావి'

'బువ్వా'

'లచ్చువమ్మ బంకులో ఉగ్గాని'

'నీలుపోసుకునేకి?'

'బోరింగు!'

'మీ యమ్మ అయ్యా!'

'యాడుండ్రి! లేడుసావీ – యీవూల్లో యాడుండ్రి!'

కిరణ్‌కి ఏడుపు వచ్చింది.

'నిన్ని! మేం సాక్కుందుంవా?'

'మరాజులెక్క! అట్టాగానయితే పెద్దసావితో సెప్పు సావి'

రత్నం వాళ్ళ ఇంటిముందు రిక్షా పెట్టుకొని వాళ్ళ ఇంటి వరండాలో తూరుపు మూల ఖాదర్ పడుకోవటం ఖాయమయింది. చేతికి చాప, దిండు, కంబళి వచ్చాయి.

రత్నం, భార్య ఉదయమే వంటపని ముగించుకొని, పిల్లలకు పెట్టి, కేరియర్లు సర్ది, వాళ్ళను పంపి, పదిగంటలకు ఇద్దరూ వెళ్ళి, ఆరుగంటలకు తిరిగివస్తారు. ఎనిమిదింటికి వంట అయిపోతుంది. తొమ్మిది కల్లా అందరూ నిద్రపోతారు.

ఉదయం పనిమనిషి వచ్చి కసవు ఊడ్చి, పాత్రలు తోమి, బట్టలు పిండి వెళ్లిపోతుంది.

ఇంతకుముందు రత్నం సంతానం మూడున్నరకల్లా ఇల్లుచేరి ఆరుదాకా అమ్మానాన్నలకోసం నిరీక్షిస్తూ వరండాలో హోంవర్కు చేసుకొని, ఆడి, నిద్రపోయి, లేచేవాళ్ళు. ఖాదర్ పిల్లల్ని దించి, ఇంటితలుపులు తీసి వాళ్ళ ముఖం కడిగి తుడిచి, టేబుల్ మీద ఉన్నవి వాళ్ళకు తినిపించి నిద్రపుచ్చి, తాను వరండాలో చేరి ఆరోజు పేపరంతా చదివేవాడు.

రత్నం ఇంటి తాళాలు ఖాదర్ చేతికిచ్చాడు. పిల్లల చదువుసంధ్యలతో పాటు మంచిచెడ్డలు చూసేపని కూడా అతడికి అప్పగించాడు. అందుకు నెలకింత జీతం ఇస్తుంటే మొదట వద్దన్న ఖాదర్ ఆపైన తీసుకోసాగాడు.

ఊరూ పేరూ తెలియని వాడికి ఇంటి తాళాలు ఇవ్వటం బాగా లేదని ఇరుగుపొరుగు అన్నా రత్నం వినిపించుకోలేదు.

ఖాదర్ ఇప్పుడు ఖాదర్ అన్న అయ్యాడు. ఖాదరన్న అని పిల్లలందరూ పిలుస్తున్నారు.

'అమ్మయ్యలు బాగుగా సదవాల్ల. కలకటర్లు కావల్ల!' అన్నాడు ఆడపిల్లలతో ఖాదర్.

'మేంవూ?' అన్నాడు మగపిల్లలు.

'అప్పయ్యాలూ మీరు గలినేరులు కావల్ల!'

అందరికీ సంతోషం.

కిరణ్ అడిగాడు 'మడి నువ్వేల గలినేరు కాకుంటివి?'

'యాడసావి, యేడే మూడు తూర్లు తీప్పి కూకుంటి. ఇంకేవి సదువు సావి!'

రత్నం భార్య సంచీ డబ్బూ చేతికిచ్చి వెళితే ఖాదర్ వస్తూవస్తూ కూరగాయలు తెచ్చేవాడు.

రత్నం సిగరెట్టు, అగ్గిపెట్టె తెమ్మంటే నిమిషాలలో తెచ్చి ఇచ్చేవాడు.

ఖాదర్‌ది గౌలీబిదనూరు. ఏడుతప్పి అనంతపురం చేరాడు. ఉర్దూ రాదు. కన్నడం కొంచెం వచ్చు. తెలుగుబాగా రాయటం చదవటం కూడా వచ్చు.

ఖాదర్‌కి అన్నదమ్ములు, అక్కసెల్లెళ్ళు ఎనిమిది

మంది. తల్లిదండ్రులకు పిల్లలు ఎవరు ఎక్కడ బతికినా, బాగా బతికితే చాలు. ఖాదర్ బాగా బతుకుతున్నట్లే వాళ్ళ విశ్వాసం. అందువల్ల అతణ్ణి వాళ్ళు పట్టించుకోలేదు. ఖాదర్ కూడా వాళ్ళకు భారం కాకుండా బతుకుతూ ఉన్నాడు.

సంవత్సరం తిరగేసరికి ఖాదర్ రత్నం వాళ్ళ ఇంటి మనిషి అయిపోయాడు.

ఒక రోజు ఖాదర్‌కి జ్వరం. అట్టాగే పిల్లల్ని స్కూలుకు తీసుకుపోయి తీసుకువచ్చాడు. రాత్రికి జ్వరం ఎక్కువయింది.

రత్నం భార్య సెలవు పెట్టి ఇంట్లో ఉండి ఖాదర్ జ్వరం తగ్గటానికి మందులు ఇప్పించింది. గంజి కాచి ఇచ్చింది. సపర్యలు చేసింది.

రిక్షా లేక స్కూలుకు పోక కాలనీలో ఉండిపోయిన వరాల మూటలు– ఖాదర్ ముద్దుగా పిలిచే పేరు– ఇళ్ళపట్టునే ఉండి పోయి, ఊరికే ఇంట్లో ఉండలేక రత్నంవాళ్ళే ఇంటికి వచ్చి, ఖాదర్ పరామర్శ చేస్తూ కూర్చున్నారు. జ్వరం చూసేవాళ్లు, చేయి పట్టేవాళ్లు, నుదురు తాకేవాళ్లు, గాలివిసిరే వాళ్లు, కబుర్లు చెప్పేవాళ్లు, ధైర్యం చెప్పేవాళ్ళు, నవ్వించేవాళ్ళు. నవ్వేవాళ్లు పెద్దసంతోషసామ్రాజ్యమయింది. కిరణ్ వాళ్లకు వచ్చేపోయే వాళ్ళను ఆహ్వానించటానికి సాగనంపటానికి, తాగటానికి నీళ్ళివటానికి సరిపోయింది ఈదెబ్బతో రాత్రికే జ్వరం పరారయింది.

తెల్లారేసరికి ఖాదర్ రిక్షా బెల్లు ఇళ్ళముందు మోగుతుంటే కొందరికి సంతోషమయింది. స్కూలుకు పోవచ్చునని, కొందరికి దుఃఖమయింది స్కూలు ఎగరగొట్టలేకపోతున్నామని.

నెల మొదటివారంలో అన్ని ఇళ్ళలో బాడుగలు వసూలు చేసుకొనే వాడు. రిక్షా బాడుగ కట్టి, మిగిలిన సొమ్ము దాచి ఉంచమని రత్నానికి ఇస్తుంటే అతడు బేంకులో అకౌంటు ఓపెన్ చేసి అందులో జమచేయసాగాడు.

బట్టలు కుట్టించుకొంటాను డబ్బులు కావాలని ఖాదర్ అడిగితే రత్నం రెండు జతలు పేంట్లూ షర్టూ కుట్టించి ఇచ్చాడు. దాచినసొమ్ముతీయలేదు. యస్.బి. అకౌంటు బుక్కు దగ్గరే ఉంచుకోమని ఇచ్చాడు రత్నం.

ఖాదర్ రిక్షా బెల్లు ఇంటి ముందు వినిపిస్తే టైం ఎంతో పిల్లలకే కాదు, పెద్దలకు తెలుసు. వాచి చూసినట్లే! సూర్యుడు ఆలస్యం చేయవచ్చుగానీ ఖాదర్ ఆలస్యంగా రాడు.

స్కూళ్ళకు సెలవయిన రోజు ఖాదర్‌కీ సెలవే! పిల్లలకు సెలవులిస్తే, రిక్షా తొక్కకుండా తానూ వాళ్ళతో ఆడుకొంటూ కాలనీలో ఉండిపోయేవాడు.

'రిక్షా తోలుకో!బాడిగ వస్తది కదేమిరా' అంటే 'మా అప్పయ్యలు, అమ్మయ్యలు ఎక్కకపోతే రిక్షా కదలుదుసావీ' అనేవాడు.

'స్కూలుకు బొయ్యే దాయ సావి రిక్షా సెలవ గావాల్లని మారాం సెత్తంది'

'పాపం దాందీ పాణమే కదేఁవిసావి' అని రిక్షాని ముద్దాడేవాడు.

అది ఎప్పుడు శుభ్రంగా ఉండేది. తుడిచితుడిచి చంపేవాడు 'అదీ పసిబిడ్డే సావి' అనేవాడు.

రెండేళ్ళలో కాలనీలో చాలా మార్పులు వచ్చాయి. ఇళ్ళు పెరిగాయి. పిల్లలు ఎక్కువయ్యారు. రిక్షాలు దండిగా వస్తూపోతూ ఉన్నాయి.

టౌను బస్సులు వచ్చాయి. రిక్షా ఛార్జీలకంటే తక్కువ ఛార్జీలు బస్సులవి.

కొందరు తమ పిల్లల్ని బస్సుల్లో పంపాలని చూశారు. ఒకటీ రెండు రోజులు పంపారు కూడా.

పిల్లలు బస్సుల్లో పోమని మారాంచేశారు. తల్లిదండ్రులు కూడా బస్సులకు ప్రాణం లేదని, అది మనిషి కాదని గుర్తించారు.

ఖాదర్‌లోని ప్రేమ తల్లిదండ్రుల్ని, స్నేహం పిల్లల్ని జయించాయి. ఎన్ని ప్రయాణసౌకర్యాలు వచ్చినా ఖాదర్ కొచ్చే బాడుగలు తగ్గలేదు.

ఒక్కటే మార్పు! వాళ్ళే పిల్లలు! కాని వాళ్ళ బరువు ఇప్పుడు ఎక్కువ. తనకు అదనంగా శక్తి ఏమీ రాలేదు.

వేసవి సెలవుల్లో రత్నం ఇంట్లో ఆపనీ ఈ పని ఖాదరే చేస్తున్నప్పుడు సిలారు సాబ్ గౌరీబిదనూరు నుంచి వచ్చాడు. రాత్రీపగలూ తండ్రీకొడుకూ తీరని మంతనాలు చేశారు. ఆ మంత్రాంగంలో తండ్రికి విజయం కలగలేదు. దాంతో రత్నంతో ఫిర్యాదు చేశాడు. మామకూతురు, మంచి సంబంధం, అమ్మాయి బొమ్మ, బుద్ధి



## బావురుమన్న శారద

సాధనవారి సంతానం చిత్రంలో లక్ష్మీరాజ్యం ప్రధాన పాత్రధారిణి. సినిమాలో ఆమెది అక్కపాత్ర. ఈ అక్కకు ఒక చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లూ వుంటారు. వాళ్లు పసివాళ్లుగా వుండగానే తల్లిదండ్రులు కన్నుమూస్తారు. పిల్లల చిన్నతనంనుంచీ ఆరంభమై వాళ్లు పెద్దవారై జీవితంలో స్థిరపడేదాకా సాగుతుంది కథ. తొలిభాగాల్లో అక్కగా ఒక బాలనటి వేయాలి. మొదట ఆ వేషం కోసం సరస్వతి అనే పిల్లను అనుకున్నారు. సరస్వతి అప్పటికి తొమ్మిదేళ్ల పిల్ల. స్వంతవూరు తెనాలినుంచి తీసుకు వచ్చారు. స్టూడియోలు, లైట్లు అంతా కొత్త. దాంతో బావురుమని ఏడ్చేసింది. పిల్ల భయపడుతోందని వద్దనుకున్నారు. అయితే చాలా సంవత్సరాల తరువాత అదే సినిమాను మలయాళంలో వీండుమ్ ప్రభాతం (మళ్లీ సూర్యోదయం) పేరిట తీశారు. అప్పుడు శారద అక్క వేషం వేసింది. తమాషా ఏమిటంటే ఆ సరస్వతే ఈ శారద. మలయాళంలో ఆ సినిమా ఘనవిజయం సాధించి బాక్సాఫీసు వద్ద కొత్త రికార్డులను కూడా నెలకొల్పింది. పెద్దయ్యాక సినిమాల్లో నటించడానికి మద్రాసు వచ్చిన కొత్తల్లో రంగస్థలంపై నాగభూషణం రక్తకన్నీరుతోపాటు మోనోయాక్టర్ చంద్రశేఖరంగారి ట్రూపులో కూడా శారద పాల్గొనేది. ఆయన దర్శకత్వంలో వేసిన భలేపెళ్లాం నాటకంలో శారదకు జోడి డాక్టరుగారి చిన్నబ్బాయి నాగరాజారావు. ఆ నాటక ప్రదర్శనకు వచ్చిన వారిలో దర్శకుడు కె. హేమాంబరధరరావు కూడా వున్నారు. ఆయన తొలిసారి దర్శకత్వం చేస్తున్న తండ్రులు కొడుకులు చిత్రం అప్పుడే మొదలు కాబోతున్నది. అందులో శారదను కూడా తీసుకున్నారు. తమాషా ఏమిటంటే తరువాత శారద వివాహం చేసుకున్న చలం ఆ సినిమాలో ఆమెకు సోదరునిగా నటించారు. ఆ సినిమా ప్రివ్యూ చూసిన నటి నిర్మలమ్మ బాగా చేశావంటూ శారదను అభినందించారు. శారదను అంతకుముందే చూసిన దుక్కిపాటి తన ఇద్దరు మిత్రులు చిత్రంలో పద్మనాభం పక్కన తీసుకున్నారు. శారద నటించిన మూడో చిత్రం మంచి చెడు. ఇక ఆ తరువాత అంతా చరిత్రే. భలేపెళ్లాం నాటకంలో శారదకు జోడీగా నటించిన నాగరాజారావు ఆ తరువాత బి. ఎన్. రెడ్డి తీసిన రంగులరాట్నం సినిమాలో విజయనిర్మల (అప్పటి పేరు నీరజ)కు జంటగా నటించాడు. కానీ, తరువాత అవకాశాలు రాలేదతనికి.

మంతురాలు, ఐదుదాకా చదివింది, ఆరోగ్యవంతురాలు, అన్నిపనులు వచ్చు, మంచి ఇల్లాలు కాగలుగుతుంది, పెళ్ళి చేసుకోమంటున్నాడు తండ్రి, ఇప్పుడొద్దంటున్నాడు కొడుకు.

ఇది కాలనీకంతటికి సమస్య అయింది.

పెళ్ళి చేసుకొని మామ పొలం చూచుకొంటూ ఉన్నూర్లో ఉండమంటున్నాడు తండ్రి.

కాలనీ వదలనంటున్నాడు కొడుకు. పంపకు అంటున్నారు పిల్లలు 'వానికి ఇప్పుడే ఏం పెళ్ళి?'

అని కోప్పడ్డారు పిల్లల తల్లిదండ్రులు.

పిల్లలు స్కూళ్ళకు ఎలాగయినా పోగలరు కానీ ఖాదర్ లేకుండా పోలేకుండా ఉన్నారు.

అందువల్ల ఖాదర్ గౌరీబిదనూరు పోనన్నాడు. కాలనీ పెద్దలు పంపమన్నారు.

సిలారు సాబ్ ఏడవటం ఒక్కటే తక్కువ. రత్నం అన్నీ ఆలోచించి ఒక షరతు పెట్టాడు. ఖాదర్‌ని పంపుతాం పెళ్ళి చేసుకొనిస్తాం. కానీ కాదర్ భార్యతో తిరిగి కాలనీకి రావాలి. గౌరీబిదనూరులో ఉండటానికి వీల్లేదు.

ఈ షరతు ఖాదర్‌కి ఇష్టం. కాలనీకి పిల్లలకీ పెద్దలకీ అంగీకారం.

తండ్రికూడా కొడుకు పెళ్లి జరిగితే చాలునని షరతుకు అంగీకరించాడు.

పెళ్ళికి మూడు రోజులు ముందుగా పంపటం, పెళ్ళయిన నాలుగోనాడు ఇద్దరినీ అనంతపురం పంపటం, ఇదీ ఒప్పందం ఈ వారం రోజుల్లోనే అన్ని తంతులూ ముగించుకోవాలి. ఈ కండిషనుకూ అంగీకరించాడు తండ్రి.

అన్ని ఏర్పాట్లు చేసి కొడుకుని తీసుకొని పోవటానికి తండ్రి వస్తే ఖాదర్ పాసుబుక్కు రత్నం సిలారు సాబ్‌కు ఇచ్చాడు.

బుక్కులో ఉన్న డబ్బుచూసి కొడుకు ప్రయోజకుడయ్యాడని తండ్రి ఆనందించాడు. డబ్బు పెళ్ళి ఖర్చుకు డ్రా చేసుకోమంటే కొడుకూ వద్దన్నాడు. తండ్రి వద్దన్నాడు. వాళ్ళమామే పెళ్ళి ఖర్చులన్నీ భరించి పెళ్ళిచేయిస్తున్నాడని తమ ఖర్చు తాను పెట్టుకోగలనని, కొడుకు సొమ్ము కొడుక్కే ఉండాలని తండ్రి తేల్చి చెప్పాడు.

ఖాదర్ బయలు దేరుతుంటే పిల్లలు, తల్లిదండ్రులే కాదు, కాలనీ వాళ్ళంతా బస్సు స్టాండుకు వచ్చి వాళ్లను సాగనంపారు.

పెళ్ళిరోజు ఉదయం ఒక బస్సు పిల్లలు తల్లిదండ్రులతో బయలుదేరి గౌరిబిదనూరు చేరింది. రత్నం భార్యా నలుగురు పిల్లలు పెళ్ళి పెద్దలై చాలా హడావుడి చేశారు. ఫాతిమా బొమ్మలాగా ఉంది. ఖాదర్ బంధువులకు అతడు సంపాదించుకొన్న బలగం మీద గౌరవం ఏర్పడింది.

ఆ పెళ్ళిలో పెద్దలకంటే పిల్లలే ఎక్కువ. పెళ్ళి పందిరిగా కంటే స్కూలు అసెంబ్లీగా ఉంది.

పెళ్ళి అయిపోగానే పిల్లలబస్సు అనంతపురం బయలుదేరి వచ్చింది.

రత్నం తమ ఇంటి వరండాను రూంచేసి ప్లాస్టరింగు చేయిస్తున్నప్పుడు నాలుగోరోజు రానే వచ్చింది.

ఇవాళ ఉదయమే బయలుదేరి మధ్యాహ్నానికల్లా ఖాదర్ భార్యతో కాలనీకి చేరవస్తాడని చెప్పి, పేపరు కోసం వెలుపలకి వచ్చారు రత్నం.

తాను బైటికి వస్తుంటే ఎవరో అమ్మాయి లోనకుపోయింది. రూమయిన వరండా మూల మీద రెండో సంచి ఉంది. రత్నం 'ఎవరివవి?' అనలేదు.

కాంపౌండులో కిరణ్ ఖాదర్ వాటేసుకుని ఉన్నారు.వాళ్ళ కాళ్ళదగ్గర ఆరోజు పేపరు ఉంది.

బావి గిలక మోగింది పాత్రలు తోముతున్న అలకిడి అవుతూ ఉంది.

ఆరోజు సెన్సెస్ వాళ్ళు వచ్చి అడిగితే రత్నం తనపేరు భార్య పేరు చెప్పి తనకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు, ఒక కోడలు అని పేర్లు చెబుతున్నాడు.

ఫాతిమా కసువు ఊడుస్తూ ఉంది.

'నా మాట మన్నించి ఖాదరన్నని సాకుతున్నందుకు 'థాంక్స్' అంటూ కిరణ్ తండ్రికి ఊపిరి సలపకుండా ముద్దులు పెడుతున్నాడు.

★


Happy Diwali

*My Dream Home My Charan Homes*

CHARAN HOMES PRIVATE LIMITED

# Satyam Meadows

SATYAM MEADOWS

(Residential Apartments), Khadhi colony, Tirupati

*Perfect Harmony at Foot Hills of Tirumala*




**1) Special Features of Project**
- Swimming Pool Children Play Area,
- Heath Club, Gym
- Generator for Lift, Light points for Common area
- Gym Society Hall
- Intercom Facility from flat to Security Room

**2) Deluxe Specifications**
- Main Door with teak Frame,
- Granite cooking platform With in built Stainless sink,
- Ceramic tiles upto 7 feet height in the Bath rooms,
- Modular Electrcal Switches, Vertified Tiles Flooring

**3) Extra Items at Free of cost**
- Car Parking, Municipal Water Supply
- UDS, Shelves & Lofts,
- AP Transco (Transformer, Panel, Board, meter etc.)

Our New Project in Chennai, "Charan Nova" starting soon

Hurry Limited Flats Available

CHARAN HOMES
PRIVATE LIMITED

Regd. 105, Ramakrishna Paradise, Reservoir Road, SVIMS Circle, Tirupati
Ph : 0877 - 3290333, 3290334, 2288779 Cell : 9392338008, 9347354455
Corp. Office : No. 11, 80' Road, HMT Layout, R.T. Nagar, Bangalore.
Ph : 080 - 23540459, 23544459, Branch Office : No7, South Bhog Road, T.Nagar, Chennai, Ph : 044 - 24334656
B.O. : Satyam Meadows, Prasanti Nagar, Khadi Colony, Tirupati - 1. Ph : 0877 -3290333



K. Satyaranaya Reddy, B.E. Civil,
Managing Director,
Cell: 093416 44559